క్లుప్తంగా

ఇస్కాన్ ఆధ్వర్యంలో రేపు కృష్ణాష్టమి



నిజామాబాద్‌నాగారం: ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈనెల 7న శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ కంఠేశ్వర్ (ఇందూరు) జిల్లా అధ్యక్షుడు రామనందరాయగురుదాసా తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో విజయలక్ష్మీగార్డెన్‌లో ఉదయం 4 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు శ్రీకృష్ణ జన్మోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు సంకీర్తన, 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మిఠాయిచంద్, బలరాం, స్వామి, సాయిలు, రాజుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

నిజామాబాద్‌సిటీ: ఎస్‌సీ జెడ్‌ఐఈఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు జయంతి సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంగా మంగళవారం ఎల్లమ్మగుట్ట ఎల్‌ఐసీ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఎల్‌ఐసీ బ్రాంచ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఉచిత డెంటల్ చెకప్, రక్త పరీక్షలు, లివర్ టెస్ట్, బీపీ, షుగరు వంటి పరీక్షలు చేయించుకున్నారు. బ్రాంచ్ కార్యదర్శి సక్కి సతీష్, సక్కి ఆనంద్, సామల శ్రీనివాస్, శివశంకర్, సంతోష్ కుమార్, గంగాధర్, ప్రోగ్రామర్ శ్రీనివాస్, సామ్రాట్ శంకర్, సంజయ్ పాల్గొన్నారు.

ముద్ర రుణాలపై అవగాహన


మోపాల్: ఎస్‌బీఐ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ముద్ర రుణాలపై మంగళవారం డిచ్‌పల్లిలోని కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్‌బీఐ ఆర్‌డీవో పీఎం క్రెడిట్ రవికుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు మాట్లాడారు. ముద్ర రుణాలకు అర్హులు ఎవరు.. ఎంతవరకు రుణం తీసుకోవచ్చు.. ఎలా చెల్లించాలనే విషయాలను వారు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఏసీ రిపేరింగ్, టూ వీలర్ రిపేరింగ్ బ్యాచ్‌లను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గురు పూజోత్సవం పురస్కరించుకుని కోచ్‌లు భాగ్యలక్ష్మీ, ముస్తాక్, షకీల్, రఘుదీప్‌లను సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేగేట్‌ను మూసివేయడం సరికాదు



ఖలీల్‌వాడి: ఊరపండుగ, వినాయక నిమజ్జన రథయాత్ర రైల్వేగేట్ మీదుగా వెళ్లడం ఎన్నో ఏళ్ల ఆనవాయితీ అని, రైల్వేగేట్ మూసివేసి ప్రజల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని మాజీ కౌన్సిలర్లు కొమ్ము రాజమల్లు, నర్సయ్య, రాజ్‌పోశెట్టి పేర్కొన్నారు. రైల్వేగేట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా బ్రిడ్జిలు లేకపోవడం విచారణమన్నారు. ఉదయం 2 గంటలు, సాయంత్రం 2 గంటలు గేట్ తెరుస్తామని స్టేషన్ మేనేజర్ తెలుపడం సరికాదన్నారు. కోనేరు సాయికుమార్, రాజస్థాన్ యువ మంచ్ సీతారాంపాండే, బస్వాపురం ఆశోక్, మాజీద్, నజీర్ తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్యామ గణేష్ అనే బాధితుడికి సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి రూ.12 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు. గడ్కోల్‌లో సత్యం ప్రసాద్‌కురూ. 36 వేల చెక్కును బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ పాప గంగారెడ్డి, గడీల శ్రీనివాస్, జీకెరెడ్డి, గంగారెడ్డి, రాములు పాల్గొన్నారు.

ఉదయనిధి స్టాలిన్‌ను బర్తరఫ్ చేయాలి

జక్రాన్‌పల్లి: సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు.

తగ్గిన వంటగ్యాస్ ధర

నిజామాబాద్‌నాగారం: ఎల్‌పీజీ వంటగ్యాస్ సబ్సిడీ రాయితీ సిలిండర్ ధరను ఈ నెల ఒకటి నుంచి కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించిందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు మాయావార్ రాజేశ్వర్ తెలిపారు. గతంలో వంటగ్యాస్ ధర రూ. 1178.50 ఉండగా ప్రస్తుత ధర రూ.978.50 ఉందని తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం

- రోడ్డు పక్కన ప్రమాదకరంగా డ్రెయినేజీ



దేవి థియేటర్ చౌరస్తా నుంచి వినాయక్‌నగర్‌కు వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్‌నగర్‌కు వెళ్లడానికి పూలాంగ్ వాగుపై వంతెన నిర్మించడంతో వాహనాదారులు, పాదచారులు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు రహదారిగా రద్దీగా ఉంటుంది. అయితే రహదారికి ఒక పక్క కంచెలు ఉన్నాయి. మరో పక్క కంచెలు లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది.

అదుపు తప్పితే అంతే...

నగరంలోని దేవి థియేటర్ చౌరస్తా నుంచి వినాయక్‌నగర్ బస్వాగార్డెన్ వైపు వెళ్లే వాహనాదారులు, స్థానికులు ఈ వైపు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. గతంలో రోడ్డు అత్యంత దారుణంగా ఉండేది. పూలాంగ్‌వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో రాకపోకల సంఖ్య పెరిగింది. రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ ప్రమాదకరంగా ఉంది. ఒక వైపు ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. మరో వైపు మాత్రం ఎలాంటి కంచెలు ఏర్పాటు చేయలేదు. వాహనాదారులు కాస్త వేగంగా వచ్చి సడన్ బ్రేక్ వేస్తే ఇక అంతే సంగతులు. డ్రెయినేజీలో పడితే ప్రాణాలు పోవడం ఖాయమని స్థానికులు అంటున్నారు. నగరంలోని 45వ డివిజన్ పరిధిలో ఉండే ఈ రోడ్డుకు డ్రైనేజీ కాలువ అత్యంత ప్రమాదకరంగా ఉన్న విషయం అందరికి తెలిసిందే. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వైపు నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నా విషయం తెలిసినా ఎవరికి వారు తమకేమి తెలియన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల డ్రైనేజీ కాలువలో ఆవు పడడంతో బయటకు తీయడానికి నానా ఇక్కట్లు ఎదురయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రెయిజీకి కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కంచె ఏర్పాటు చేయాలి

అధికారులు స్పందించి రోడ్డు పక్కన డ్రెయినేజీకి తక్షణమే రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి. డ్రెయినేజీ కాలువ ప్రమాదకరంగా ఉంది. ఈ మధ్య ఆవు పడితే తీయడానికి అనేక ఇబ్బందులు పడ్డాం.

– సత్యం, స్థానికుడు

బిడ్డకు ముర్రుపాలు తాగించాలి



మోపాల్: మండలంలోని న్యాకతండాలో మంగళవారం జాతీయ పోషణ మాసం సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్‌చార్జి సీడీపీవో స్వర్ణలత మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలపై రెండేళ్ల వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బుజ్జి, కో ఆర్డినేటర్ రంజిత, ఉపాధ్యాయులు రఘువీర్, అంగన్‌వాడీ టీచర్లు సీమతాయి, కమల పాల్గొన్నారు.

లేబర్ కమిషనర్ కార్యాలయానికి తరలివెళ్లిన కార్మికులు



తరలివెళ్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: తెలంగాణ బిల్డింగ్ అండ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయానికి కార్మికులు మంగళవారం తరలివెళ్లారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ద్యారంగుల కృష్ణ, సునీత గురుస్వామి, నిర్మల, లలిత మునవర్, తిమ్మయ్య, శాంతాబాయి పాల్గొన్నారు.

అవినీతి పార్టీలను ఓడించాలి



మాట్లాడుతున్న ఆకునూరి మురళి

నిజామాబాద్‌నాగారం: దేశంలో విద్వేశ, విభజన, రాష్ట్రంలో అవినీతి, ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న పార్టీలను ఓడించడానికి ప్రజలు, మేధావులు విద్యావంతులు సిద్ధంగా ఉండాలని జాగో తెలంగాణ ప్రతినిధులు ఆకునూరి మురళి(రిటైర్డ్ ఐఏఎస్), జస్టిస్ బి చంద్రకుమార్ అన్నారు. మంగళవారం రాత్రి బోధన్ రోడ్డులోని లింబ్రాగార్డెన్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యకు బడ్జెట్‌లో కేవలం 2.5 శాతం కేటాయించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వక తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గారుస్తుందన్నారు. తెలంగాణలో కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలు చేస్తు పబ్బం గడుపుతుందన్నారు. విద్య, వైద్యంలో పక్షపాతం చూపుతుందన్నారు. అన్ని రంగాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

మోపాల్: రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండలంలోని అమ్రాబాద్, మంచిప్ప ప్రాంతాల్లో అధిక వర్షాలకు నష్టపోయిన పంటలు, ధ్వంసమైన రోడ్లు, చెరువులను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున ఇస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్.. ఇంతవరకూ నయాపైసా ఇవ్వలేదని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలకు మాయమాటలు చెప్తూనే కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షాలకు అమ్రాబాద్ శివారులోని వెంకట్రాంనాయక్ తండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, దీంతో రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. వెంటనే మరమ్మతులు చేసి రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. అలాగే పర్క్యులేషన్ ట్యాంక్‌కు గండి పడి నీరంతా వెళ్లిపోయాయని, ఆ ట్యాంకుకు కూడా మరమ్మతులు చేయించాలన్నారు. బున్నె రవి, సాయికుమార్, సుభాష్, రవి, డాన్ శ్రీను, చందర్ ఉన్నారు.

రోబోటిక్‌తో మోకాళ్ల ఆపరేషన్



నిజామాబాద్‌నాగారం: మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు రోబోటిక్ జాయింట్ రిప్లేసెంట్ చికిత్సతో ఎంతో ఉపశమనం పొందవచ్చని హైదరాబాద్ సోమాజీగూడ యశోద ఆస్పత్రి సీనియర్ డాక్టర్ సునీల్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ముప్కాల్‌కు చెందిన గంగాధర్ అనే సీనియర్ నేషనల్ కబడ్డీ క్రీడాకారుడు రోబోటిక్ వైద్యం చేయించుకున్న తర్వాత ఆయన పొందిన అనుభూతిని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్యులు పాల్గొన్నారు.

వర్షానికి ధ్వంసమైన రోడ్డు



ఇందల్వాయి: మండలంలో ప్రధాన రహదారులు భారీ వర్షాలకు ధ్వంసమయ్యాయి. ఇందల్వాయి–ధర్పల్లి మార్గాన్ని బీజేపీ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేశ్ పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మెకు ఏబీవీపీ మద్దతు



సమ్మెలో మాట్లాడుతున్న శివ

మోపాల్: తెలంగాణ విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట చేపట్టిన సమ్మెకు ఏబీవీపీ నాయకులు మంగళవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బచ్చనబోయిన శివ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుండే అధ్యాపకులు ధర్నాలు, సమ్మెలు చేసే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉండబోదని ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు టీయూలో పని చేస్తున్న అధ్యాపకులు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే యూనివర్సిటీలను కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడుతామని పేర్కొన్నారు. నాయకులు సాయికృష్ణ, ప్రసాద్, సింహాద్రి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీజీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

సుభాష్‌నగర్: జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లను తనిఖీలు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్, నగర అధ్యక్షుడు అఖిల్ కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భద్రతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, బాలికల హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే టీజీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సోహెల్, మహేశ్, సుజిత్, అఫ్తాబ్, ఇమ్రాన్, రాజేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రెండు సెల్‌ఫోన్లు అందజేత

ఖలీల్‌వాడి: నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న ఇద్దరికి ఎస్సై ప్రవీణ్ కుమార్ మంగళవారం అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్లను గుర్తించి, అందించినట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	77,200
22 క్యారెట్స్	56,240		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	25	50
బెండకాయ	10	20	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	10	20	దోసకాయ	10	20
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	35
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	20	40
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖుషి(తెలుగు)- 1.25,4.30,7.40
	బెదురులంక-2012(తెలుగు)- 10.40
స్క్రీన్-2	ఖుషి(తెలుగు)- 10.45,10.20
	బెదురులంక-2012(తెలుగు)- 1.50
	బాయ్స్ హాస్టల్(తెలుగు)- 7.30
స్క్రీన్-3	జైలర్(తెలుగు)-1.20,7.30,10.40
	బెదురులంక-2012(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఖుషి(తెలుగు)- 12.00,3.25,6.50, 10.15
స్క్రీన్-2	గదర్-2(హిందీ)- 11.00,2.30
	ఖుషి(తెలుగు)- 6.05,9.30
స్క్రీన్-3	జైలర్(తెలుగు)-10.35,7.00
	ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 2.00
	ది టీనేజ్‌మాట్-2డీ(ఇంగ్లీష్)-4.35
	బెదురులంక-2012(తెలుగు)- 10.25
స్క్రీన్-4	బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.30
	లవ్ ఆల్(తెలుగు)-4.35
	డ్రీమ్ గర్ల్-2 (హిందీ) - 7.30
	గదర్-2 (హిందీ) - 10.30
దేవి	ఖుషి
నటరాజ్	బెదురులంక (తెలుగు)
లలితామహల్	గుడంబా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నగరంలో టీచర్లను సన్మానిస్తున్న రోటరీ జేమ్స్ సభ్యులు



మంచిప్ప జెడ్పీహెచ్‌ఎస్‌లో..



స్నేహ సొసైటీలో..



కేర్ డిగ్రీ కళాశాలలో..

సాక్షి, నెట్‌వర్క్: నిజామాబాద్‌అర్బన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయా పాఠశాలల్లో టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. పలు గ్రామాల్లో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలేకు నివాళులు అర్పించారు.



శంకర్‌భవన్ పాఠశాలలో..



నగరంలో కాకతీయ ఒలింపియాడ్‌లో..



సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో..



ఇందల్వాయిలో..



నడిపల్లి తండాలో ఘనంగా తీజ్

మోపాల్: డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి తండాలో తీజ్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన యువతులు తొమ్మిది రోజులపాటు పూజలు చేసిన గోధుమ మొలకలను చెరువులో నిమజ్జనం చేశారు. సర్పంచ్ ప్రమీల రాజేష్, విఠల్ రాథోడ్, కారోబార్ వెంకట్రాం నాయక్, గులాబ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

నిజామాబాద్ సిటీ: నగరంలోని గోల్‌హనుమాన్ ఆలయంలో మంగళవారం అఖండ హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన పారాయణం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కొనసాగింది. ఆలయ కమిటీ చైర్మన్ నీలగిరి రాజు, డైరెక్టర్ కృష్ణరెడ్డి, ముత్యాల ప్రకాష్, శ్రావణ్, రాహుల్, రాకేష్, శ్రీనివాస్, రజనికాంత్ పాల్గొన్నారు.

